

మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 255 | కర్నూలు | గురువారం అక్టోబర్ 16 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు**
**ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్**
**ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు**



అమరావతి, అక్టోబర్15(శ్రీచక్ర) ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గోనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు.

# నేటి ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

**ప్రత్యేక విమానంలో నేరుగా కర్నూలుకు చేరిక**

అమరావతి, అక్టోబర్15(శ్రీచక్ర) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. అధికారిక సమాచారం ప్రకారం.. ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు.



అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు**

కర్నూలు, అక్టోబర్15(శ్రీచక్ర) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, షక్కీరవ్వ కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో




ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

**రూ.13, 400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**ఎక్స్ వేదికగా మోడీ తెలుగులో ట్వీట్**

న్యూఢిల్లీ, అక్టోబర్15(శ్రీచక్ర) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట



ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

# గూగుల్ రాకతో మారనున్న విశాఖ

**టీని పెటటుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి**
**ఏఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక**
**చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం**
**మీడియాతో ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**

అమరావతి, అక్టోబర్15((శ్రీచక్ర) : గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గూగుల్ పెట్టుబడితో లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో



గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ (మిగతా 8 లో)

# ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం**
**సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు**



కర్నూలు, అక్టోబర్15( : ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే ..

విజయవాడ, అక్టోబర్15(ఆర్ఎన్ఎ): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండివడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు.

# బుల్‌డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

**మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్**




అమరావతి, అక్టోబర్15 మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.



# సంపాదకీయం

## ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు.

## సర్వర్ లేక నిలిచిపోయిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రగతి) గ్రామీణ బ్యాంక్ సేవలు, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు,



ఎమ్మిగనూరు, అక్టోబర్, 15 ( శ్రీ చక్ర ): ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోని ఎమ్మిగనూర్,నందవరం, గోనెగండ్ల, మంత్రాలయం, హెచ్. మురువాని, పెద్దకడబూరు, తదితర మండలాల్లో గత 10 రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు సర్వర్ లేక పూర్తిగా నిలిచిపోవడంతో, దానితోపాటు ఫోన్ పేలు కూడా పూర్తిగా పనిచేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వినియోగదారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హెచ్.మురువాని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంత రైతులు అయిన జాలవడి,కమ్మలుదిన్నె, కంబదహాల్, దొడ్డిమేకల, గంగలపాడు, హెచ్.మురవని పలు గ్రామీణ ప్రాంత రైతులు బ్యాంకులో రుణాలను తీసుకున్నప్పటికీ గాను వాటిని వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకుందామని బ్యాంకుకు వెళితే సర్వర్ లేదని బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుకుంటున్నారని పలు గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది లోపల వడ్డీలు కట్టదామనుకుంటే బ్యాంకులో సర్వర్ లేక ఇప్పటికి పది రోజులు కావస్తున్నా చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంత రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని అన్నదాతలు, పొదుపు మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక అటు బ్యాంక్ సిబ్బంది, ఇటు గ్రామీణ ప్రాంత రైతులకు, పొదుపు మహిళలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని పలు గ్రామీణ ప్రాంతా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు హెడ్ ఆఫీస్ అయిన గుంటూరు నుండి ఎటువంటి సేవలను,సర్వర్ ను నిలిపివేయకుండా అన్నివేళలా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మరియు ఫోన్ పేలు కూడా ఎటువంటి సర్వర్ ప్రాబ్లం లేకుండా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా నుండి పలు గ్రామీణ ప్రాంతా రైతులు కోరుతున్నారు.

## కలాం జయంతి సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ



వరదయ్యపాలెం,అక్టోబర్15(శ్రీచక్ర):మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం చేన్నవారిపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థిని విద్యార్థులకు బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ ఫౌండేషన్ వారు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిణి సరస్వతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని పేద విద్యార్థుల కోసం బిఈపి సి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం ఇంతటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రియాజ్ ను అభినందించారు. ఈ సంస్థ ద్వారా మరిన్ని కార్యక్రమాలు జరగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు రియాజ్, అబ్దుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునీశ్వరి, ఉపాధ్యాయులు శశి కుమార్ రుశేంద్ర, సుజాత, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ను కలసిన దేవాంగ నాయకులు

### దేవాంగ సమాజానికి వాయులింగేశ్వరునికి ఉన్న బంధం మరింత బలపడేందుకు కృషి చేద్దాం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 15(శ్రీచక్ర):శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దేవాంగ సమాజానికి శ్రీ వాయులింగేశ్వర స్వామివారితో ఉన్న ఆధ్యాత్మిక బంధం గురించి చర్చించారు.దేవాంగులు ఈ ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని, సమాజం?దేవస్థానం మధ్య బంధం మరింత బలపడేలాసేవా సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు.దేవస్థానం అభివృద్ధి, చేనేత కళాకారుల ప్రోత్సాహం, సేవా కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలపై కూడా చర్చించారు.చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ మాట్లాడుతూ సమాజం అభ్యున్నతికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్టు త్యాగరాజు తెలిపారు.దక్షిణ భారత దేవాంగ సంక్షేమ సంఘ సమాఖ్య ఉపాధ్యక్షులు మన్నెముద్దు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చిల్లకూరు దశరధరామిరెడ్డి ని కలిసిన మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి





కోట అక్టోబర్ 15 (శ్రీచక్ర): తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చిల్లకూరు.దశరథరామిరెడ్డి ని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాల,చాక్లెట్ మాలతో,సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు, సేవాగుణం,మంచి మనసు వ్యక్తి చిల్లకూరు దశరధరామిరెడ్డికి కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా పదవి రావడం మాకు ఎంతో సంతోషకరమని తెలిపారు.బాధ్యతలు చేపట్టటానికి సహకరించిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, అక్బర్ బాషా,మైనార్టీ నాయకులు నౌషద్ బాషా,తిమ్మనాయుడుపాలెం బూత్ కో కన్వీనర్ మద్రి నాగభూషణం,నాగేళ్ల గురునాథం, తెలుగుదేశం పార్టీ నాయకురాలు రాజేశ్వరి,నాగేళ్ల నారాయణ,కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ మీజూరు మధుబాబు,తదితరులు పాల్గొన్నారు.

## జరుగుమల్లి లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

కోట అక్టోబర్ 15 (శ్రీచక్ర): ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తమ చేతులు కడుక్కోవడాన్ని ప్రోత్సహించడానికి,సమీకరించడానికి ఒక అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ ప్రమోషన్ ప్రచారం పగటిపూట కీలకమైన సమయాల్లో చేతులు కడుక్కోవడం ,సబ్బుతో కడుక్కోవడం చాలా ముఖ్యం.ఈ నేపథ్యంలో 2008లో, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ దేను మొదటిసారిగా జరుపుకున్నారు.కోట మండలం జరుగుమల్లి పంచాయతీ లో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమంను ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జరుగుమల్లి పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చురు రవీంద్రా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వ్యాధులు,ఇన్ఫెక్షన్లను నివారించడానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడం ఈ రోజు లక్ష్యం,ఈ దినోత్సవాన్ని స్మరించుకోవడానికి, 70 దేశాలలో 120 మిలియన్లకు పైగా పిల్లలు సబ్బుతో చేతులు కడుక్కోవాలని ప్రోత్సహించారు.అప్పటి నుండి, ఈ ఉద్యమం ఊపందుకుందని ప్రభుత్వాలు,పాఠశాలలు,ఎన్ జీ ఓ లు,ప్రైవేట్ సంస్థలు వంటి వివిధ వాటాదారుల నుండి మద్దతును పొందిందన్నారు.



## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 4.27 కోట్లు



మంత్రాలయం, అక్టోబర్ 15,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సెప్టెంబర్ నెల17 వ తేదీ నుంచి అక్టోబర్ నెల 15వ తేదీ వరకు హుండీ ఆదాయం రూ. 4,27,09,103లు వచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. అలాగే బంగారం 121 గ్రాములు, వెండి 859 గ్రాములను భక్తులు కానుకులుగా హుండీలో సమర్పించుకున్నారని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## రైతులకు యూరియా కార్డుల పంపిణీ



కోట అక్టోబర్ 15 (శ్రీ చక్ర): కోట మండలంలోని కోట రైతు సేవ కేంద్రం నందు యూరియా పంపిణీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ దారా.ప్రమీల చేతులమీదుగా రైతులకు యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ మేరకువ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రైతుకు తాము సాగు చేస్తున్న వరి ఎకరాకు 3 బ్యాగులు యూరియా విడతల వారీగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే ప్రస్తుతం కోట మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలలో 341 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కావున రైతులు ఈ సీజన్లో యూరియా కోసం ఆందోళన చెందవలసిన పరిస్థితి లేదని తెలియజేశారు.ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడమే కాకుండా అధిక యూరియా వినియోగం వల్ల జరిగే నష్టాలను కూడా అరికట్టవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండలాధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,నెల్లూరు. మోహన్ రెడ్డి,మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కోటా రెడ్డి, కొకర్ల.మధు యాదవ్,కోట ఎంపీటీసీలు శంషుద్దీన్,ధారా సురేష్ , కోటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## 205 జాతీయ రహదారులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతనీ చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి,అక్టోబర్ 15(శ్రీచక్ర) : 205 జాతీయ రహదారులకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ రహదారులకు పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై తిరుపతి, చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు,రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తహసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...205 జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న మల్లవరం, పుత్తూరు తిరుచానూరు, తూకివాకం, గాజుల మాంధ్యనీ, వడమాలపేట మండలాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ రహదారులు పి డి లు, రెవెన్యూ అధికారులతో కలిసి జాతీయ రహదారుల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడి చెన్నై రవీంద్రరావు,జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, తాసిల్దార్ లు, వీఆర్వోలు, జాతీయ రహదారుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కి అభినందనలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



డోన్, అక్టోబర్ 15 (శ్రీచక్ర): గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ తో ఒప్పందం కుదుర్చుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయానికి నాంది పలికారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గూగుల్ సంస్థ పెట్టుబడులు తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వీట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు.గూగుల్ రావడం ఏపీ భవిష్యత్తు అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారుతుందని. అభివృద్ధి కేంద్రీకరణ మాటలకే పరిమితం కాకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు.

## పీఎం మోదీ కి వ్యతిరేకంగా వామ పక్షాలు భారీ ఎత్తున ర్యాలీ




కర్నూలు, అక్టోబర్ 15 (శ్రీచక్ర): మన దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తూ బుధవారం కర్నూలు నగరంలో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమవేదికపై సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు ,సీపీఐ(ఎం ఎల్)లిబరేషన్ రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,రాజఅవ పార్టీ రాష్ట్ర నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి .ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ ,ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,చెన్నకేశవులు,పి.డి.ఎస్ యు జిల్లా నాయకులు కె.సోమశేఖర్, మద్రిస్వామి,మరియు రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

**ప్రణాళిక ప్రకారం అందరూ సమన్వయంతో పని చేయాలి**
**ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి**
**ఎవరికి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలి**
**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**









కర్నూలు, అక్టోబర్ 15 (శ్రీచక్ర): అక్టోబర్ 16న కర్నూలులో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అడిషనల్ డిజి ఎన్.మధుసుధన్ రెడ్డి, ఐజి శ్రీకాంత్, డిఐజి లు కోయ ప్రవీణ్, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లతో కలిసి రాష్ట్ర డిఐజి సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రధాని పర్యటన మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్, రూట్ మ్యాప్ , రాగమయూరి బహిరంగ సభ, గూగుల్ జియో మ్యాప్ ను తెర పై చూపిస్తూ రాష్ట్ర డిజిపి గారికి వివరించారు. ప్రధాని పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. బందోబస్తు విధులు నిర్వహించే ఐపియస్ అధికారులకు డిజిపి దిశా, నిర్దేశం చేశారు. ప్రధాని పర్యటనలో భద్రతా పరమైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్రింది స్థాయి పోలీసు సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ బాగా పని చేయాలన్నారు. కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఎపి రాష్ట్ర డిజిపి మాట్లాడుతూప్రదాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బహిరంగ సభకు ఎక్కడి నుండి ఎన్ని బస్సులు వస్తున్నాయనే ప్రతి విషయం పై అవగాహన ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇంఛార్జ్ ఐపియస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్ షో ఉన్నచోట బ్యారికేడ్స్ , రోప్ పార్టీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరం అయితే వాలంటీర్ల సహకారం తీసుకోవాలన్నారు. మ్యాన్ ప్యాక్ లలో ఉన్న ఛానెల్ ని ఇయర్ ఫోన్స్ కు కనెక్ట్ చేసుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కి, పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్ళింపు, కాన్వాయ్ లు, ఎయిర్ పోర్టు, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభకు ఇరువైపుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా బస్సులు, ఆటోలు రోడ్డు పై ఆపకుండా ప్రక్కకు ఆపే విధంగా చూసుకోవాలన్నారు. అడిషనల్ డిజి ఎన్. మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూఅవసరమైన చోట్ల, నన్నూరు టోల్ గేట్ దగ్గర అత్యవసరం అయితే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్ షో ఉన్న చోట పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్న ప్రజలు లేచి నిలబడి గుమిగూడకుండా, వెనుక ఉన్న ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలన్నారు. బహిరంగ సభ వద్ద మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.వివిఐపిలు వెళ్ళేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష్ణ కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, కృష్ణ కాంత్ పటేల్, సీతారాం,పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి , దేవరాజ్, సుమిత్ సునీల్ , కమాండెంట్ ఆనంద్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీ లు, డిఎస్పీలు ఉన్నారు.

## సహచర మంత్రులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం

**కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు జోరుగా**





కర్నూలు, అక్టోబర్ 15 (శ్రీచక్ర): ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు కర్నూలు పర్యటన సందర్భంగా జరుగుతున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బృందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి గారు ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు.తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఇరిగేషన్ రిటైర్డు ఇంజనీర్ సుబ్బారాయుడు మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ఘన నివాళి

**సుబ్బారాయుడు రాయలసీమకు చేసిన మేలు మరువలేనిది**



కర్నూలు, అక్టోబర్ 15(శ్రీచక్ర): ఎడారి లాంటి రాయలసీమకు చుక్క నీరు అందినా బ్రతుకుతాం అన్న ఆశతో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే రాయలసీమ ఉద్యమకారులకు తనున్నానని భరోసా ఇస్తూ, ఉద్యమకారులకు సలహాలు, సూచనలు ఇస్తూ నిజమైన రాయలసీమ బిడ్డగా ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు నిలిచారని, ఆయన మృతి రాయలసీమ ఉద్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయం సాధించేందుకు ప్రతి రాయలసీమ ఉద్యమబిడ్డ పనిచేస్తారని రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం కర్నూలులో మృతి చెందిన రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు పార్థివదేహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ పేదరికి నిర్మూలన, రైతుకు నీరు అందిస్తే తను బ్రతుకుతూ దేశానికి అన్నం పెడతాడన్నా నమ్మకం సుబ్బారాయుడు ఆలోచన అన్నారు. రాయలసీమలోని అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వంతో కలిసి సుబ్బారాయుడు రూపాకల్పన చేశారాని, కొన్ని సాధించినా మరికొన్ని ప్రభుత్వం వద్ద ప్రతిపాధనలలోనే ఉన్నాయని వాటిని సాధించి సుబ్బారాయుడుకు అంకితం ఇస్తామని, సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం సుబ్బారాయుడు ఆశయం అని వాటిని సాధించేందుకు రాయలసీమ ఉద్యమకారులుగా ముందుంటామని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు ఇస్తే బ్రతుకుతారు అని పాలకులకు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు సాధించి కరువును శాశ్వతంగా తరిమిన నాడే ఇంజనీర్ సుబ్బారాయుడుకు నిజమైన నివాళి అని బైరెడ్డి అన్నారు. రాయలసీమ ఉద్యమనాయుడు సీమ కృష్ణ, వేముల శ్రీధర్ శెట్టి తదితరులు ఉన్నారు

# నేడు కర్నూలులో ప్రధాని పర్యటన

**కర్నూలులో భద్రతా ఏర్పాట్లను పరిశీలన**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**





కర్నూలు, అక్టోబర్ 15 (శ్రీచక్ర): నేడు కర్నూలులో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సిసి కెమెరాల కంట్రోల్ రూమ్ ను , బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ గారు బుధవారం స్వయంగా పరిశీలించారు. కర్నూలు నగర శివారు ఓర్వకల్లు మండలం, నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగమయూరి గ్రీన్‌హిల్స్ లో 'సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ నిర్వహించనున్న సంధర్బంగా అడిషనల్ డిజి ఎన్ . మధుసుధన్ రెడ్డి , ఐజి శ్రీకాంత్, కర్నూల్ రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ లతో కలిసి రాష్ట్ర డిఐజి గారు ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రదేశాలలో , హెలి ప్యాడ్ , బారికేడ్లు, విఐపి గ్యాలరీలు, కమాండ్ కంట్రోల్ , రోడ్డు మార్గాలు , ట్రాఫిక్ మళ్ళింపు, పార్కింగ్ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో పర్యటించి, భద్రతా ఏర్పాట్లను డిజిపి గారు పరిశీలించారు.మోదీ పర్యటన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర డిజిపి వెంట డిఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప కాగినెల్లి, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష్ణ కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి , సుమిత్ సునీల్, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీ లు , డిఎస్పీలు ఉన్నారు.

## మాజీ సైనికులకు ఇంటి స్థలాలు కాలనీలు ఇవ్వాలి




మార్కా పురం అక్టోబర్ 15 శ్రీచక్రమార్కాపురం మాజీ సైనికుల హౌసింగ్ బోర్డు సొసైటీ అధ్యక్షులు చిన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటి స్థలాలను ఇచ్చి మాజీ సైనికుల కాలనీలను ఏర్పాటు చేయాలని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుమారు 312 మంది హౌసింగ్ బోర్డు సొసైటీలో సభ్యులుగా చేరారని వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేసినట్లు చిన్నయ్య తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన వెల్ఫేర్ ఆఫీసర్ త్వరగా డాక్యుమెంట్స్ తీసుకొని రండి కుదిరినంత వరకు కలెక్టర్ తో మాట్లాడి కాలనీలను ఏర్పాటుచేస్తామనితెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఏ.పి.జే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్రమార్కాపురం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డ్ ప్రకాశ్ నగర్ పరిధిలో ఏ.పి.జే అబ్దుల్ కలామ్ 94 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించినగిద్దలూరుమాజీశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సైన్టిస్ట్ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రపంచశాంతికి సమైక్యతకు ఎంతో కృషి చేశారని గొప్ప మానవత వాది అని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## వెలుగు కార్యాలయం నందు ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవంచేతులు శుభ్రం చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యల బారిన పడకండి వెలుగు ఏపిఎం పిచ్చయ్య వెల్లడి



మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్ర శ్రీ చక్ర మార్కాపురం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా మార్కాపురం పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు ఏపిఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో సిబ్బంది మరియు డ్వాక్రా మహిళలతో హ్యాండ్ వాష్ దేనుబుధువారంననిర్వహించారు.. ఈ సందర్భంగా ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోనుట ద్వారా అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని తెలిపారు. .ప్రతిఒక్కరూతప్పనిసరిగా చేతులను పరిశు భ్రంగా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.. అన్ని గ్రామ స్వయంసేవ సంఘాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సూచించారు.. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు,అకౌంటెంట్,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి హాసన్ బాద సర్పంచ్ సతీష్ రావు శుభాకాంక్షలు.రాజమండ్రిలో సోమును కలిసి సత్కారం.

రామచంద్రపురం, అక్టోబర్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,ఏ.పీ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు పుట్టినరోజు పురస్కరించుకొని ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు బుధవారం రాజమండ్రిలో బిజెపి పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ సోము వీర్రాజుని స్వయంగా నాగిరెడ్డి సతీష్ రావు కలిసి దుశాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆత్మనిర్భర్ భారత్ సంక



కార్యకలాపాల గురించి నాగిరెడ్డి సతీష్ రావుతో పేర్కొన్నారు..

# బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జయంతి కార్యక్రమం

**విద్యార్థులకు ఫ్యాడ్లు స్వీట్లు పంపిణీ చేసిన రాష్ట్ర బిజెపి నాయకురాలు షేక్ షబానా**





మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్రఈమార్కాపురం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల నందు బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించి స్వీట్లను పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి షబానా తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అబ్దుల్ కలాం జీవిత విషయాలను విద్యార్థులకు బోధించి తల్లి తండ్రి లేని ఇద్దరు విద్యార్థులను షేక్ షబానా బిజెపి కృష్ణారావు చేరొక విద్యార్థిని దత్తత తీసుకొని వారి చదువులకు కావలసిన అవసరాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షేక్ షబానా మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థులను దత్తత తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా అబ్దుల్ కలాం అడుగుజాడలలో నడిచి విద్యార్థులు భావితరాలకు బాసటగా నిలవాలని విద్యార్థులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కిక్ బాక్సర్ నిహారిక.పలువురు ప్రముఖులు అభినందనలు






రామచంద్రపురం, అక్టోబర్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణానికి చెందిన రత్నం కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థిని కారుమూరి నిహారిక జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఈమేరకురాజమండ్రి ఎస్ కే వి టి హై స్కూల్లో ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అండర్ 14 17 విభాగంలో 69వ ఎస్ఏఎపి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారు 2000 వేల మంది విద్యార్థులు పాల్గొనగా రామచంద్రపురం పట్టణానికి చెందిన రత్నం కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థిని కారుమూరి నిహారిక ఫైనల్ ఫైట్ లో విశాఖపటణానికు చెందిన సాయి అకాడమీ అమ్మాయితో తలబడి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. దీంతో ఈనెల 28న అరుణాచలప్రదేశ్ లో జరగబోయే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి నిహారిక మాత్రమే స్వర్ణ పథకాన్ని సాధించడం గర్వకారణం అని ఈ పోటీలను నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అడ్మిన్ సెక్రటరీ వి.భువనేశ్వరి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవిడి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిహారికాను ఎంతగానో ప్రోత్సహిస్తున్న మాస్టర్ బికే రత్నం కోచ్ ఆంజనీ కుమార్ ఎస్ వెంకటేష్ రామచంద్రపురం పట్టణంలో ప్రముఖులతో పాటు నియోజకవర్గంలో పలువురు ఈసందర్భంగా అభినందించారు.

# కోట మండలం కొత్తపాళెం గ్రామంలో కోటి సంతకాల సేకరణ సూపర్ సక్సెస్...,

**కొత్తపాళెంలో వైసీపీ యువనాయకుడు నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో...,**






కోట అక్టోబర్ 15 (శ్రీచక్ర): కోట మండలం కొత్తపాళెం గ్రామంలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైసీపీ యువనాయకుడు నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెట్ ను, సంతకాల సేకరణ ఫారాన్ని ఎమ్మెల్సీ ఆవిష్కరించగా, సర్పంచ్ బందిల ప్రసన్న మొదటి సంతకం చేశారు. నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి ఇంటి ఎదురుగానున్న మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా వేదికలో వైసీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు విజనరీ పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తున్నారని అన్నారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, ఉన్నత ఆశయానికి గండి కొడుతున్న కూటమి సర్కారు వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. సేకరించిన కోటి సంతకాల ఫారాలను గవర్నర్ కు అందజేసామని కూటమి ప్రభుత్వ మెడలు వంచి తీరుతామని ఆయన అన్నారు. నాలుగేళ్లు ఓపిక పడితే తమ ప్రభుత్వం వస్తుందని ప్రైవేట్ పరం చేసిన మెడికల్ కళాశా లలను తిరిగి ప్రభుత్వం వెడికల్ కళాశాల గమార్చడం ఖాయమన్న తమ అధినేత జగన్ చెప్పిన మాట లను ఎమ్మెల్సీ గుర్తు చేసారు. ఏడాది న్నర కాలంలో తెచ్చిన రూ.లక్షల కోట్లు అప్పులు ఏంచేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్సీ మురళీధర్ ప్రశ్నించారు. జగనన్నకు మంచి పేరు వస్తుందనే కక్షతోనే చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కుట్రపూరితంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగిస్తున్నారని విమర్శించారు. అక్టోబర్ 10 నుంచి నవంబరు 22 వరకు గ్రామ, వార్డు స్థాయిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, సూపర్‌సిక్స్ పేరుతో చంద్రబాబు చేసిన మోసాన్ని కూడా యావత్ ప్రజానీకానికి క్షుణ్ణంగా వివరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

## సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అన్నవరత్నాలు సూపర్ హిట్‌వైసిపి మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి. సయ్యద్ గౌస్ మొహిద్దిన్ వెల్లడి




మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్రమార్కాపురం. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో దిగ్విజయం గా అమలైన నవరత్న పథకాలు సూపర్ హిట్ అయి ప్రజల మనస్సులలో 100 %సక్సెస్ అయ్యాయని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధువారం న ఒక ప్రకటన లో తెలిపారు.. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ నవరత్న పథకాలు సూపర్ హిట్టు అయ్యాయనే! అభిప్రాయంతో ఉన్న రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.. సూపర్ సిక్స్ హామీలన్నీ ఎన్నికల ప్రచారం కోసమేనని ప్రజలు గ్రహించారాని ఆయన తెలిపారు.. కూటమి సర్కార్ ఇచ్చిన హామీల భ్రమలో నుంచి బయటికి వస్తున్న ప్రజలు వైసిపి వైపు మొగ్గు చూపుతున్నారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడించారు. ప్రజాక్షేత్రం లో వైసీపీకి వస్తున్న ఈ ప్రజాధరణను చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు.. త్వరలోనే కూటమి సర్కార్కు మంగళగిరి మాన్యాలు తప్పవని ఆయన జోష్యం చెప్పారు.. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించకుండా అధికారం ఉంది కదా అని అహంకారంతో మాట్లాడితే వైసీపీ చూస్తూ ఊరుకోదని, ప్రజలకుఅండగా నిలుస్తామని వైసీపీ నేత గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు.

## ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినజనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురంఅక్టోబర్15 శ్రీ చక్రమార్కాపురం ఒంగోలు నగరం మాగుంట కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసరెడ్డి.కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం బొకే పూలమాలవేసిజన్మదినశుభాకాంక్షలు తెలిపినజనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, శివ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం 94వ జయంతి కార్యక్రమంనివాళులు అర్పించిన విహెచ్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి



మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్రమార్కాపురం భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఆయనజయంతినిపురస్కరించుకుని వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అని, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి అని భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్తఅనిఅన్నారు. అలాగేఆయన రాష్ట్రపతి గా దేశానికి చేసినసేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ బాబు,నర్సింగ్ ప్రిన్సిపాల్ విజయకుమారి,డీన్ డాక్టర్ చంద్రరేఖ, డిప్లమా ఇంచార్జ్ మాధవి, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలుఅధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండు గ మా గుంట శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జన సముద్రం గ మారిన మా గుంట కార్యాలయం



మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్రమార్కాపురం ఒంగోలులో రాంనగర్ 2 వ లైనులో మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాగుంట రాఘవ రెడ్డి శ్రీ మాగుంట నిఖిల్ బాబు, సాంఘిక సంక్షేమ శేఖ మాత్యులు శ్రీ డోల బాల శ్రీ వీరాంజనేయ స్వామి , సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ బి ఎన్ విజయకుమార్ గా నీబీటజీ చైర్మన్ శ్రీ షేక్ రియాజ్ , ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చైర్మన్ శ్రీ నూకసాని బాలాజీ , శ్రీ బాచిన చెంచు గరటయ్య , పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ కామేపల్లి సీతారామయ్య, శ్రీ అయినాబత్తిన ఘన శ్యాం , శ్రీ తాతా ప్రసాద్ , శ్రీ కుప్పా రంగసాయి , శ్రీ బెల్లం సత్యనారాయణ , శ్రీ సరస్వతి సంస్థల అధినేత శ్రీ రమణా రెడ్డి, శ్రీ ఆత్మకూరి బ్రహ్మయ్య , శ్రీ కండే శ్రీను శ్రీ నరసింహం శ్రీ కూరపాటి శ్రీనివాస్ రావు , జిల్లా అధికారులు తదితర నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం అక్టోబర్ 15 శ్రీ చక్ర×మార్కాపురం అమరావతి, అక్టోబర్ 15:×ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుల జాబితాను బుధవారం సాయంత్రం ఆ పార్టీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 19 మంది నాయకులకు ఈ జాబితాలో చోటు దక్కింది. ప్రకాశం జిల్లా నుంచి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ జాబితాలో స్థానం పొందడం విశేషం.. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ ఏలూరి "ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తాను. బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా ప్రయోజనాలు ప్రతీ వేదికలో గళమెత్తి వినిపిస్తాను" అని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం, గొబ్బూరు గ్రామానికి చెందిన ఏలూరి రామచంద్రారెడ్డి.. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, అలాగే పశ్చిమ రాయలసీమ శాసన మండలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. గతంలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల్లో కూడా కీలక భూమిక పోషించారు, అయితే జాతీయవాద భావజాలంతో మెలిగే ఆయన.. వ్యవహారశైలి నచ్చక దేశం కోస

## నాల్గవవార్డ్ లో శరవేగంగా జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులు.దగ్గరుండి పరిశీలిస్తున్న కౌన్సిలర్ స్వేతామధు.





రామచంద్రపురం, అక్టోబర్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గీత థియేటర్ సమీపంలో నాలుగో వార్డ్ నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు బుధవారం ఇక్కడ జరుగుతున్న సిసి రోడ్డు పనులను నాలుగో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, సచివాలయం కార్యదర్శి సత్తి ధన కృష్ణారెడ్డి, దగ్గరుండి పరిశీలించారు.అలాగే కాంట్రాక్టర్ పెంటపాటి అన్నవరం బాధ్యతగా రోడ్డు పనులను దగ్గరుండి చేయిస్తున్న ఈ సిసి రోడ్ నిర్మాణ గీత థియేటర్ వద్ద మున్సిపల్ 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి కేటాయించిన 7లక్షల 74 వేల 551 రూపాయలతో 98 మీటర్లు పోడవు,3 మీటర్లు వెడల్పు గల సీసీ రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని కౌన్సిలర్ స్వేతామధు ఈసందర్భంగా పేర్కొన్నారు.ఇప్పటి వరకూ అస్తవ్యస్తంగా ఉన్న ఈ రహదారికి సిసి రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గూగుల్ తో గేమ్ చేంజర్ కాబోతున్న విశాఖ.. విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, అక్టోబర్ 15 (శ్రీ చక్ర)గూగుల్ సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు పడిందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ల కృషి వల్లే ఇది సాధ్యమైందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ఈ కొత్త సాంకేతికత ఉపయోగపడుతుందన్న ఆశా భావాన్ని సుభాష్ వ్యక్తం చేశారు. గూగుల్ సంస్థ విశాఖలో హైపర్ స్కిల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం గేమ్ చేంజర్ గా మారబోతోందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఐటీ.. ఐటీ అనేలా విశాఖనగరం రూపుదిద్దుకోబోతోందని ఆయన తెలియజేశారు. ఏఐ టెక్నాలజీని సైతం విశాఖకు నిలయంగా మలిచే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ఏకంగా దాదాపు 11లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఒక్కగూగుల్ సంస్థే లక్ష 33 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెడుతోందంటే అది బాబు గ్యారెంటీకి దిక్సూచిగా నిలుస్తుందని వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పథంలో సాగుతున్న విశాఖ రూపురేఖలు ఈ డేటా సెంటర్ తో పూర్తిగా మారిపోతాయన్న ఆకాంక్షను సుభాష్ వ్యక్తం చేశారు. అటు ఉత్తరాంధ్ర వారికే కాకుండా కోస్తా జిల్లాలోని ఐటి నిపుణులకు ఈ సెంటర్ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. భారత డిజిటల్ ఎకానమిని సమూలంగా మార్చేందుకు ఈ కేంద్రం ప్రేరకం అవుతుందని మంత్రి తెలియజేశారు. సీఎం చంద్రబాబు చొరవ, లోకేష్ శ్రద్ధాసక్తులకు మంత్రి సుభాష్ అభినందనలు తెలియ జేశారు.

## అబ్దుల్ కలాం దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత మంత్రి సుభాష్ తండ్రి సత్యం





రామచంద్రపురం, అక్టోబర్ 15 (శ్రీచక్ర) భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న, క్షిపణి పితామహుడు ఎపిజె అబ్దుల్ కలాం గొప్ప దార్శనికుడు, మార్గ దర్శిని అని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాలయంలో అబ్దుల్ కలాం 94వ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలడని కలాం నిరూపించారన్నారు. అలాగే రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు పోగలడని, ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని భారత మాజీ రాష్ట్రపతి కలాం నిరూపించారన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని కలాం ఇచ్చిన సందేశం ప్రపంచ వ్యాప్తంగా యువతకు తారక మంత్రంలా పని చేసిందన్నారు. రక్షణ, అంతరిక్ష, వైద్య, మానవ రంగాల కోసం కృషి చేసిన శాస్త్రవేత్త అన్నారు. అగ్ని, పృథ్వీ క్షిపణుల రూప శిల్పి కలాం అన్నారు. కలాం సూక్తి వలన పర్యావరణం,చెట్ల పెంపకం పట్ల ఆయనకున్న అవగాహనను తెలియ జేస్తుందని చెప్పారు. ఆయన నిత్య విద్యార్థి అని అందుకే అబ్దుల్ కలాం జన్మదినమైన అక్టోబర్ 15 ను అంతర్జాతీయ విద్యార్థి దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని చెప్పారు. ఆయన నిరాడంబరత, మానవీయత ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె పిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, వీరబాబు, కోట తాతబ్బాయి, ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ, ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి..



జీలుగుమిల్లి అక్టోబర్ 15( శ్రీ చక్ర) నేటి తరం మాజి రాష్ట్రపతి భారత రత్న అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు పేర్కొన్నారు.మండలం లోని లక్ష్మీపురం, ములగలంపల్లి పాఠశాలలో భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి. ప్రసాద్, ఎమ్.వెంకటేష్ ,సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భీమేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు



రామచంద్రపురం, అక్టోబర్ 15 (శ్రీచక్ర) దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీల్లో ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 05-07-2025 నుంచి 15-10-2025 వరకు 102 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ24,72,056/-రూపాయలు, 2.200మిల్లి గ్రాములు బంగారం,99 గ్రాములు వెండి రాగా, అన్నదానం హుండీ ద్వారా లక్షా 64,వేల 675/-రూపాయిలు వచ్చినట్లు భీమేశ్వర స్వామి దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని మీడియాకు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు . అలాగే రామచంద్రపురం డివిజన్ తనిఖీదారులు బాలాజీ రాంప్రసాద్ , గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ , వెల్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వై వి వి సత్యనారాయణ , అర్చకులు సిబ్బంది ,సేవా సిబ్బంది, భక్తులు, పెంకే సాంబశివ ,ఆళ్ల బుజ్జి , దవులూరి రామకృష్ణ ,అల్లం రామకృష్ణ , నవీన్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

విజయవాడ, అక్టోబరు 15,ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### చాట్ లీక్... కలకలం

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

### చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందనమాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## జోహార్ కప్ హాకీ టోర్నీ.. చేతులు కలిపిన భారత్-పాక్ ప్లేయర్లు..!

గత కొంతకాలంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పరిస్థితులు మరింత దిగజారిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచులపై కనిపించింది. మ్యాచ్ ఇరుదేశాల ఆటగాళ్లు కరచాలనం చేయని విషయం తెలిసిందే. ఈ అంశంలో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. తాజాగా భారత్-పాకిస్తాన్ మధ్య సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ హాకీ టోర్నీలో



ఆసక్తికర ఘటన చోటు చేసుకున్నది. మంగళవారం జూనియర్ హాకీ మ్యాచ్‌కు ముందు రెండు దేశాల జాతీయ గీతాలు ఆలపించారు. ఆ తర్వాత ఇరుదేశాల ఆటగాళ్లు హై-ఫైవ్ చేశారు. మ్యాచ్ 3-3తో డ్రాగా ముగిసింది. ఆ తర్వాత, రెండు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేస్తున్నట్లు కనిపించింది.కొన్ని వారాల కిందట జరిగిన ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండు దేశాల ఆటగాళ్ల మధ్య అలాంటి దృశ్యం కనిపించని విషయం తెలిసిందే. ఆసియా కప్ క్రికెట్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో భారత జట్టు పాకిస్తాన్‌తో కరచాలనం చేయడానికి నిరాకరించింది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు గౌరవం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ పేర్కొంది. ఫైనల్‌లో భారతదేశం పాకిస్తాన్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. ఆ సమయంలో పాక్ హోంమంత్రిగా ఉన్న ఏసీసీ చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ నుంచి సైతం ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించింది.ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో మ్యాచులు ఆడకూడదని సైతం డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే. ఆసియా కప్ తర్వాత, సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్తాన్ జట్టుతో కరచాలనం చేయకూడదనే విధానం భవిష్యత్తులో కొనసాగుతుందా? అని ప్రశ్నించగా.. బ్యాలెన్స్‌గా సమాధానం ఇచ్చాడు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో తనకు తెలియదని.. తాము ఇంటర్నేషనల్ టోర్నీలో మాత్రమే పాక్‌తో ఆడుతామని.. మళ్లీ ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో చూద్దామని.. ప్రస్తుతం ఆ క్షణాలను ఆస్వాదించాలనుకుంటున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం టీం ఇండియా క్రీడా స్ఫూర్తికి, జాతీయ గౌరవానికి మధ్య సమతుల్యతను కొనసాగించాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది.సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ హాకీ టోర్నమెంట్‌లో భిన్నమైన వాతావరణం ఉంది. మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ హాకీ సమాఖ్య (ఖఊఈ) తన ఆటగాళ్లను భారత ఆటగాళ్లతో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితిని, ఘర్షణల జోలికి వెళ్లకూడదని.. కేవలం ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని ఆదేశించింది. ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ భారత ఆటగాళ్లు కరచాలనం చేయకపోతే, దాన్ని విస్మరించి ముందుకు సాగాలని ఆటగాళ్లు మానసికంగా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎలాంటి భావోద్వేగ ప్రతిచర్యలు, సంజ్ఞలను చేయొద్దని సూచించామన్నారు. అయితే, మైదానంలో దీనికి విరుద్ధంగా సీన్ కనిపించిందన్నారు. ఇరుదేశాల ఆటగాళ్లు మ్యాచ్‌కు ముందు, తరువాత పరస్పర గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన ఈ హాకీ మ్యాచ్ 3-3తో ఉత్కంఠభరితంగా డ్రా కావడమే కాకుండా.. క్రీడా స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు.

## ఆ రికార్డు బద్దలు కొట్టిన ఆఫ్గాన్.. కొత్త చరిత్ర సృష్టించింది..



అబుదాబి: యుఎఇ వేదికగా బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్‌ల మధ్య మూడు టి-20లు, మూడు వన్డేల సిరీస్ జరిగింది. టి-20 సిరీస్‌లో ఆఫ్గానిస్థాన్‌ని బంగ్లాదేశ్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. అయితే వన్డే సిరీస్‌లో ఆఫ్గాన్ ప్రతీకారం తీర్చుకుంది. బంగ్లాదేశ్‌ను వన్డే సిరీస్‌లో 3-0 తేడాతో చిత్తు చేసింది. ముఖ్యంగా మూడో వన్డేలో ఏకంగా 200 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఈ క్రమంలో ఓ అరుదైన రికార్డును బద్దలు కొట్టింది. అబుదాబి వేదికగా జరిగిన వన్డే సిరీస్‌లో తొలి వన్డేలో ఐదు వికెట్ల తేడాతో గెలిచి అఫ్గాన్, రెండో మ్యాచ్‌లో 81 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక నామమాత్రపు మూడో వన్డే మంగళవారం జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గాన్.. 50 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టపోయి 293 పరుగులు చేసింద. బ్యాటింగ్‌లో జద్రాన్ 95, నబీ 62, గుర్బాజ్ 42 పరుగులతో రాణించారు. అనంతరం లక్ష్య చేధనలో బంగ్లాదేశ్ 93 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో అఫ్గాన్ మూడో వన్డేలో 200 పరుగుల తేడాతో గెలిచి.. వన్డే సిరీస్‌ని అఫ్గానిస్థాన్ 3-0 తేడాతో సిరీస్‌ని క్లీన్ స్వీప్ చేసింది. ఈ క్రమంలో అబుదాబి వేదికగా జరిగిన వన్డేల్లో పరుగుల పరంగా ఇదే అత్యధిక తేడాతో విజయం. గతంలో ఈ రికార్డు సౌతాఫ్రికా ఐర్లాండ్‌పై ఇదే వేదికగా 174 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు ఆ రికార్డును అఫ్గానిస్థాన్ బద్దలు కొట్టింది. కొత్త రికార్డును సెట్ చేసింది.

## తొలి 6 ఇన్నింగ్స్‌ల్లో 5 డకౌట్లు.. 6 ఏళ్ల తర్వాత రెండో పరుగు!

శ్రీలంక మాజీ క్రికెటర్ మార్వన్ ఆటపట్టు జీవితం మనందరికీ ఒక పాఠం. కెరీర్‌లో ఎన్ని వైఫల్యాలు ఎదురైనా.. వెక్కిరింపులకు గురైనా పట్టు వదలుకుండా ఆట పట్టు అనుకున్నది సాధించాడు. 1990లో శ్రీలంక తరఫున తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిన ఆటపట్టు తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ డకౌటయ్యాడు.ఈ వైఫల్యంతో జట్టు నుంచి వేటుకు గురయ్యాడు. కానీ ఆటపట్టు ఏ మాత్రం నిరాశకు గురవ్వలేదు. నెట్స్‌లో గంటలకొద్దీ ప్రాక్టీస్ చేస్తూ.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పరుగుల మోత మోగించాడు. దాంతో 21 నెలల సుదీర్ఘ విరామం తర్వాత అతనికి మళ్లీ శ్రీలంక జట్టులో అవకాశం దక్కింది. కానీ మళ్లీ అదే వైఫల్యం అతన్ని వెంటాడింది.రీఎంట్రీలో తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన ఆట పట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు మాత్రమే చేశాడు. దాంతో మళ్లీ జట్టుకు దూరమయ్యాడు. అయినా అతను ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో ప్రాక్టీస్ చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుగ్గా రాణించడంతో 17 నెలల సుదీర్ఘ విరామం తర్వాత అతనికి మళ్లీ శ్రీలంక తరఫున ఆడే అవకాశం వచ్చింది.ఈ సారి ఆటపట్టు ఖచ్చితంగా రాణిస్తాడని అంతా అనుకున్నారు. కానీ తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో ఆటపట్టు డకౌట్‌గా వెనుదిరిగాడు. అతని పేలవ ప్రదర్శనతో సెలెక్టర్లు కూడా విసిగిపోయారు. ఇతనికి బిగ్ మ్యాచ్ టెంపర్‌మెంట్ లేదని భావించారు. ఆట పట్టు స్థానంలో ఎవరూ ఉన్నా ఆటను వదిలేసి మరో



కెరీర్‌ను ఎంచుకునేవారు. కానీ మార్వన్ ఆట పట్టు మాత్రం అలా చేయలేదు. క్రికెటర్‌గా సత్తా చాటాలనే తన లక్ష్యాన్ని వదిలేయలేదు. మరింత కష్టపడి ఆటను మెరుగుపర్చుకున్నాడు. మూడేళ్ల తర్వాత మళ్లీ అతనికి శ్రీలంక తరఫున ఆడే అవకాశం దక్కింది.ఈ సారి మాత్రం ఆటపట్టు అదగొట్టాడు. 1997లో భారత్‌తో మోహాలి వేదికగా జరిగిన టెస్ట్‌లో ఆట పట్టు తొలి సెంచరీ నమోదు చేశాడు. 17 ఇన్నింగ్స్‌ల నిరీక్షణ తర్వాత ఆటపట్టుకు తొలి సెంచరీ దక్కింది. ఈ సెంచరీ తర్వాత అతను వెనుదిరిగి చూసుకోలేదు. అసాధారణమైన ఆటతో శ్రీలంక కెప్టెన్‌గా ఎదిగాడు. సారథిగా 2004లో ఆసియా కప్ కూడా అందించాడు.ఓవరాల్‌గా శ్రీలంక తరఫున 90 టెస్ట్‌లు ఆడి 5502 పరుగులు చేశాడు. ఇందులో 16 సెంచరీలు, 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 268 వన్డేల్లో 8529 రన్స్ నమోదు చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుస వైఫల్యాలకు నిరాశ చెంది ఆటపట్టు క్రికెట్‌ను వదిలేస్తే ఈ సక్సెస్ సాధించలేకపోయేవాడు.అతని కెరీర్‌ను సరిగ్గా గమనిస్తే.. తొలి 6 ఇన్నింగ్స్‌ల్లో 5 డకౌట్లు ఉంటే.. కెరీర్‌లో రెండో పరుగు చేసేందుకు 6 ఏళ్ల సమయం పట్టింది. ఎన్నిసార్లు వైఫల్యం ఎదురైనా.. తనకు నచ్చిన ఆటను, లక్ష్యాన్ని వదిలేయలేదు. వేరే కెరీర్ చూసుకోలేదు. తనపై నమ్మకం ఉంచి ముందుకు సాగాడు.మార్వన్ కథ చెబుతున్న పాఠం ఏంటంటే.. వైఫల్యం తాత్కాలికం, కష్టం శాశ్వతం. ఓటమి అనేది అంతం కాదు.. అది మరోపాఠానికి ఆరంభం. ఎన్నిసార్లు పడిపోయినా.. మళ్లీ లేచేందుకు అవకాశాలు ఉంటాయి. ఇంకా చెప్పాలంటే మార్వన్ పడిపోయిన ప్రతీసారి మరింత బలంగా లేచాడు.

## ఫుట్‌బాల్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించిన క్రిస్టియానో రోనాల్డో



లిస్బన్ : ఫేమస్ ఫుట్‌బాల్ ప్లేయర్ క్రిస్టియానో రోనాల్డోసరికొత్త చరిత్ర సృష్టించాడు. వరల్డ్‌కప్ 2026 క్వాలిఫయింగ్ టోర్నీల్లో అత్యధిక గోల్స్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. పోర్చుగల్ తరపున ఆడుతున్న రోనాల్డో ఇప్పటి వరకు వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ మ్యాచుల్లో అత్యధికంగా 41 గోల్స్ చేశాడు. లిస్బన్‌లోని ఇస్టాడియో జోష్ అల్వలేడ్ స్టేడియంలో హంగేరితో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ కొత్త ఫీట్‌ను అందుకున్నాడు. అయితే పోర్చుగల్, హంగేరీ మధ్య జరిగిన వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్ 2-2 గోల్స్ తేడాతో డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రోనాల్డో రెండు గోల్స్ చేశాడు.వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల చరిత్రలో గత రికార్డు గ్వాటెమాలా ప్లేయర్ కార్లో రూయిజ్ పేరిట ఉన్నది. అతను తమ దేశం తరపున క్వాలిఫయింగ్ మ్యాచుల్లో 39 గోల్స్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేశాడు రోనాల్డో. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ మ్యాచుల్లో 40 గోల్స్ మైలురాయి దాటిని తొలి ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోనాల్డో చరిత్ర సృష్టించాడు. అయితే ఇప్పటి వరకు కూడా పోర్చుగల్ జట్టు వచ్చే ఏడాది జరిగే ఫిఫా వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేదు. నవంబర్ 14వ తేదీన ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే, రోనాల్డో జట్టు వరల్డ్‌కప్‌కు క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## వెనక్కి వచ్చేసిన స్టార్ ఆల్‌రౌండర్.. శివం దూబేకు ఏమైంది?



ముంబై : టీమిండియా ఆల్‌రౌండర్ శివం దూబే తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టూరుకు రెండు వారాల ముందు అతనికి వెన్ను నొప్పి వచ్చినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలిసింది. అక్టోబర్ 29 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్‌కు భారత జట్టులో శివం దూబే ఉన్నాడు. వాస్తవానికి శివం దూబే ముంబై జట్టు తరపున రంజీలో ఆడాల్సి ఉన్నది. జమ్మూకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు కొన్ని రోజుల క్రితం దూబే జమ్మూకు వెళ్లాడు. కానీ అక్కడ ఉన్న కోల్డ్ వెదర్ వల్ల శివం దూబే ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సమయంలో అతని వెన్ను పట్టేసినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. గాయం తీవ్రం కాకముందే ముంబై జట్టు జాగ్రత్త పడింది. దీంతో అతను మంగళవారం తిరిగి ముంబై చేరుకున్నాడు. మెడికల్ టీమ్ ఇచ్చిన సలహా మేరకు దూబే రెస్టు తీసుకోనున్నాడు.ఆసీస్ టూరుకు ప్రకటించిన 16 మంది సభ్యుల టీ20 బృందంలో శివం దూబే ఉన్నాడు. అయితే ఆ భారీ టూరుకు ముందే దూబేకు గాయం కావడం కొంత ఆందోళనకరంగా కనిపిస్తున్నది. కానీ ఆ సిరీస్ ప్రారంభం కావడానికి ముందే దూబే మళ్లీ ఫిట్ అవుతాడని ఓ మీడియా తన కథనంలో తెలిపింది. ఈ వారం చివరలోగా శివం దూబే ఫిట్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు ముంబై టీమ్ నిపుణులు చెబుతున్నారు

## ఆసీస్‌కు విరాట్, రోహిత్.. గంభీర్ లేకుండానే..



న్యూఢిల్లీ: వెస్టిండీస్ సిరీస్‌ని విజయవంతంగా పూర్తి చేసుకున్న భారత జట్టు ఆస్ట్రేలియాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో తొలి బ్యాచ్‌లో కొంతమంది క్రికెటర్లు ఆస్ట్రేలియాలకు పయనమయ్యారు. వీరిలో వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు.. స్టార్ బ్యాట్స్‌మెన్లు.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఉన్నారు. వీరితో పాటు టెస్ట్ వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, ఓపెఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ కూడా ఢిల్లీ విమానాశ్రయంలో కనిపించారు. కొంత మంది సహాయక సిబ్బంది కూడా వీరి వెంట ఉన్నారు. అయితే తొలి బ్యాచ్‌లో జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం వెళ్లడం లేదు. రెండో బ్యాచ్‌తో కలిసి సాయంత్రం ఆయన ఆస్ట్రేలియాకు పయనం కానున్నారు. ఇక ఆస్ట్రేలియాతో టీం ఇండియా మూడు వన్టేలు, ఐదు టి-20ల్లో తలపడనుంది. అక్టోబర్ 19 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం అవుతుండగా.. అక్టోబర్ 29 నుంచి టి-20 సిరీస్ ప్రారంభం అవుతుంది.

## కోహ్లీ, రోహిత్‌కి ఇదే చివరి సిరీస్.. బిసిసిఐ రియాక్షన్ ఇదే..

టీం ఇండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఒకరి తర్వాత ఒకరిగా అన్నట్లుగా టెస్టులు, టి-20ల నుంచి రిటైర్‌మెంట్ ప్రకటించారు. ప్రస్తుతం వీరిద్దరు వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతున్నారు. త్వరలో ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్‌లో రో-కోల జోడి తమ ఆటతో అభిమానులను అలరించనున్నారు. అయితే ఈ సిరీస్ తర్వాత తమకు బ్యాడ్‌న్యూస్ వచ్చే అవకాశం ఉందనే సోషల్‌మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఈ సిరీస్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్‌లు వన్డేల నుంచి కూడా రిటైర్ అవుతారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు వ్యాపార సలహా సేవలు క్రీడా పరికరాలు జ్యోతిష్య సేవలు జిల్లా వార్తలు రాజకీయ పార్టీ సభ్యత్వం స్టాక్ మార్కెట్ కోర్సులు స్థానిక టూర్ ప్యాకేజీలు లైఫ్ స్టైల్ బ్లాగ్ ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ అయితే దీనిపై బిసిసిఐ రియాక్ట్ అయింది. ఢిల్లీలో మంగళవారం బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీశ్ శుక్లా మీడియాతో మాట్లాడాడు.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! :

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక



ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా వడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.




# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం




ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు. చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీవడదాం' అన్నారు.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ




టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.





# 20నుంచి ఓటిటిలోకి మళయాల మిరాజ్

మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.

# ధమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arca de, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**